

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఎన్టీఆర్ కృష్ణా
ఆదివారం 11 మే 2025



# నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి






- దేశంకోసం అంతా ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం
- ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం
- ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం
- భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ శుభపరిణామం
- దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్‌ఫెయిత్ కార్యక్రమానికి హాజరైన సీఎం, డిప్యూటీ సీఎం

**విజయవాడ బ్యూరో, మే 10, మేజర్ న్యూస్ :** మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా నేషన్ ఫస్ట్ నినాదంతో దేశాన్ని కాపాడుకోవాల్సి ఉందని, ఏ సమస్య వచ్చినా భారతదేశంలో ఉండే ప్రతి ఒక్కరూ సంఘటితంగా ఉండాల్సిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ శాంతిని ఉగ్రవాదం పట్టి పీడిస్తోందని, తీవ్రవాదం, ఉగ్రవాదం దేశంలో అనిశ్చిత పరిస్థితులకు, ఆర్థిక ఇబ్బందులకు కారణం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో రాజ్ భవన్‌లో శనివారం గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్ ఫెయిత్ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు...

**పహల్గాంలో మారణకాండ సృష్టించారు**

పహల్గాంలో ఉగ్రవాదులు మారణకాండ సృష్టించారు. ఉగ్రవాదుల కాల్పుల్లో 26 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. ఇది పర్యాటకులపై జరిగిన దాడి కాదు... దేశ శాంతి సుస్థిరతను దెబ్బతీసే అంశం.. మనందరం కులమతాలకు అతీతంగా ముక్తకంఠంతో ఉగ్రదాడిని ఖండించాం. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యుల బాధను ఎవరూ తీర్చలేరు. ఉగ్రవాదుల కాల్పుల్లో మన రాష్ట్రానికి చెందిన ఇద్దరు పర్యాటకులు చనిపోయారు. మన దేశం ఉగ్రవాదంపై పోరాడుతోంది. పహల్గాం కాల్పుల తర్వాత సరిహద్దుల్లో ఐదారు రోజులుగా మిగతా 2లో

### జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పదవి

# బీజేపీకే ?

**రేసులో ఉత్తమ్ చంద్ భండారీ, పీయూష్‌తో పాటు మరికొంతమంది పేర్లు పరిశీలన**



**విజయవాడ మేజర్ న్యూస్ :** జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ బీజేపీకి దక్కే అవకాశం కనిపిస్తోంది. తాజాగా నామినేటెడ్ పదవులు కేటాయింపులు జరుగుతుండడంతో జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ వైపే అందరి చూపు పడింది. అయితే ఇటీవల కేటాయించిన పదవుల్లో టీడీపీ, జనసేనకు చెందిన వారికే అత్యధికంగా కేటాయింపులు జరిగాయనే ప్రచారం జరుగుతుంది. ఈ సమయంలో బీజేపీ కొన్ని నామినేటెడ్ పదవులు అడిగినట్లు సమాచారం. అందులో జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ ఒకటిగా ప్రచారం జరుగుతుంది. ఏపీలో మార్వాడీలకు ప్రత్యేక స్థానం ఉంది. అన్ని పార్టీలతో వారికి సత్సంబంధాలు కలిగి ఉండడం విశేషం. అయితే ప్రాంతీయ పార్టీలు ఒకవైపేతే జాతీయ పార్టీ విషయానికొస్తే బీజేపీ వైపే మార్వాడీలు అత్యధికంగా మొగ్గు చూపుతారనే వినికిడి. ఎప్పుడు సార్వత్రిక ఎన్నికలు జరిగినా మార్వాడీలు ఏపీలోని ఏ జిల్లాలో ఉన్నా రాజస్థాన్‌లోని తమ సొంత జిల్లాలకు వెళ్ళి మరీ ఓటు వేసి వస్తుంటారు. ఇక్కడ ఓటుహక్కు కలిగిన వారు తమ ఓటు హక్కును మిగతా 2లో...

# 12న తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



- తిరువూరు డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి
- కలెక్టరేట్‌లోనూ అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా, మే 10, మేజర్ న్యూస్ :** ఈ నెల 12వ తేదీ సోమవారం తిరువూరు డివిజన్ లోని మండలాలకు చెందిన ప్రజల సౌకర్యార్థం తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) జిల్లా స్థాయి కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఓ ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల జిల్లాస్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమాన్ని తిరువూరు డివిజన్ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో జిల్లాస్థాయిలో గ్రీవెన్స్ నిర్వహించడం జరుగుతోందని.. అయితే ఈసారి తిరువూరు డివిజన్ ప్రజల సౌకర్యార్థం తమకు సమీపంలోనే ప్రత్యేకంగా కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. తిరువూరు బస్టాండ్ వెనుక ఆర్యవైశ్య కళ్యాణమండపంలో ఉదయం 10 గంటల నుండి అర్జీల స్వీకరణ ప్రారంభమవుతుందన్నారు. తిరువూరు డివిజన్‌తో పాటు మిగిలిన ప్రాంతాల ప్రజలు కూడా తిరువూరులో అర్జీలు 2లో

(మొదటిపేజీ తరువాయి)


(ఫైల్ ఫోటో)

## బీజేపీకే జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పదవి ?

వినియోగించుకుంటుంటారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ పై మార్వాడీల ఆశలు మరింత పెరిగాయి. అయితే టీడీపీ, బీజేపీ నుంచి డిమాండ్ ఎక్కువుగా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే తాజాగా జైన్ కార్పొరేషన్‌ను బీజేపీగా అడిగినట్లుగా విశ్వసనీయ సమాచారం. ఇటీవల 2014 లో జరిగిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేసి అప్పట్లో 39వ డివిజన్‌ను బీజేపీ సొంతం చేసుకుంది. సార్వత్రిక ఎన్నికల్లోనూ అంతా ఒకే తాటిపైకి వచ్చి మరీ ఓటు హక్కు వినియోగించుకొని మరీ ఒక పార్టీకి మెజార్టీ ఇస్తుండడం విశేషం. అయితే 2021లో జరిగిన విఎంసి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఆఖరు నిముషంలో పోటీకి నిష్క్రమించడం అప్పటికప్పుడు గతంలో గెలిచిన వ్యక్తినే మళ్ళీ తెరపైకి తేవడం ప్రచారంలో వెనకబడడంతో వైసిపి గెలిచింది. ఇతర పార్టీలకు సపోర్ట్ చేసే మార్వాడీలను తమ పార్టీ లోకి తెచ్చే విధంగా బీజేపీ జైన్ కార్పొరేషన్ ద్వారా ప్లాన్ రచిస్తున్నట్లు సమాచారం. ఈ నేపధ్యంలోనే జైన్ కార్పొరేషన్ ను బీజేపీ కి కేటాయించమని టీడీపీ, జనసేన ను కోరినట్లు తెలుస్తోంది.

ప్రధానంగా బీజేపీలో మార్వాడీలు అత్యధిక మంది వివిధ పదువుల్లో కలిగి ఉన్నారు. ఏళ్ళ తరబడి బీజేపీ పార్టీలో కొనసాగుతూ పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని నిర్వహిస్తూ బీజేపీ బలోపేతంకు కృషి చేస్తున్నారు. అయితే అమరావతి రాజధాని ప్రాంతానికి ప్రధాని మోదీ రావడం మొదటి నుంచి అమరావతి రాజధానికి బీజేపీ కట్టుబడి ఉండడంతో విజయవాడ లాంటి ప్రాంతంలోని వ్యక్తికి జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ ను కేటాయించేలా బీజేపీ అధిష్టానం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఉత్తమ్ చంద్ భండారీ వైపు అధిష్టానం మొగ్గుచూపుతున్నట్లుగా తెలుస్తోంది. 2014 లో జరిగిన విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బీజేపీ పోటీ చేసిన స్థానాల్లో ఓడిపోగా అప్పట్లో మార్వాడీలు అత్యధికంగా ఉన్న 39 వ డివిజన్ నుంచి బీజేపీ తరపున పోటీ చేసిన ఉత్తమ్ చంద్ భండారీ గెలుపొందారు. ఆ తర్వాత బీజేపీ ఫ్లోర్ లీడర్‌గా పనిచేసి ప్రజా సమస్యలపై బీజేపీ తరపున గళం వినిపించారు. అదేవిధంగా 2021 లో జరిగిన ఎన్నికల్లో వేరే వ్యక్తికి సీటు కేటాయించడం ఆ వ్యక్తి ఆఖరి నిముషంలో వెనక్కి తగ్గడంతో మళ్ళీ ఉత్తమ్ చంద్‌కే బి ఫామ్ ఇచ్చి ఎలక్షన్ బరిలోకి దింపారు. కాని సరైన ప్రచారం లేకపోయినా బీజేపీ కి 900 ఓట్లు బీజేపీ దక్కాయి. ప్రస్తుతం 37 వ డివిజన్ గా మారిన తరుణంలో బీజేపీకి బలం మరింత పెరిగింది. దాదాపు ఈ డివిజన్ లోనే 3500 ఓట్లు మార్వాడీవి ఉన్నాయి. ఈ నేపధ్యంలోనే పీయూష్ పేరు కూడా వినిపిస్తుంది. గతంలో బీజేపీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలయ్యాడు. జైన్ కార్పొరేషన్ చైర్మన్‌గా ఉత్తమ్ చంద్, పీయూష్‌తో పాటు మరి కొంతమంది పేర్లు వినిపిస్తుంది. అయితే పశ్చిమ నియోజకవర్గంలోనే మరో రెండు పేర్లు తెరపైకి వస్తుండడంతో అధిష్టానం వారి పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఏదిఏమైనప్పటికీ జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ పదవి బీజేపీకి దక్కే అవకాశం కనిపిస్తోంది. చూడాలి కూటమి ప్రభుత్వంలో జైన్ వెల్ఫేర్ కార్పొరేషన్ పదవి ఎవరిని వరిస్తుందోనని...

## 12న తిరువూరులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక



సమర్పించవచ్చని.. విజయవాడలోని జిల్లా కలెక్టరేట్‌లో కూడా అర్జీలు సమర్పించేందుకు ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. ఎప్పటి మాదిరిగానే డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

# నేషన్ ఫస్ట్ అందరి నినాదం కావాలి




- దేశంకోసం అంతా ఏకతాటిపైకి రావడం గొప్ప విశేషం
- ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదం
- ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం
- భారత్-పాక్ మధ్య కాల్పుల విరమణ శుభపరిణామం
- దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- రాజ్‌భవన్‌లో గవర్నర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటర్‌ఫెయిత్ కార్యక్రమానికి హాజరైన సీఎం, డిప్యూటీ సీఎం

(మొదటిపేజీ తరువాయి)

ఉద్రిక్త పరిస్థితులు ఏర్పాడ్డాయి. ఈ సమయంలో మన త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. ఈ పోరాటంలో కొందరు సైనికులు, పౌరులు ప్రాణాలు కోల్పోయారు. యుద్ధంలో మన రాష్ట్రానికి చెందిన వీర సైనికుడు మురళీ నాయక్ ప్రాణాలు వదిలారు. 25 ఏళ్ల వయసులో దేశ రక్షణ కోసం ప్రాణాలు వదిలారు. తన దేహంపై జాతీయ జెండా కప్పుకుని చనిపోతానని చెప్పి వీరోచితంగా పాకిస్తాన్‌తో పోరాడి మురళీనాయక్ చనిపోయారు.

### ప్రజల్ని బాధపెట్టే ఉగ్రవాదాన్ని ఉపేక్షించం







ఇతర దేశాలను దెబ్బతీసే ఆలోచన భారతదేశం చేయదు. మనదేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకుంటూనే ఎవరైనా మనమీదకు వస్తే గట్టిగా సమాధాన మిస్తాం. ప్రజల్ని బాధపెట్టే తీవ్రవాదం, ఉగ్రవాదాన్ని ఎప్పటికీ ఉపేక్షించం. దేశంలోని ప్రతి కులం, ప్రాంతం, మతం దేశంకోసం పని చేస్తామని చెప్పాయి. ప్రజాస్వామ్యంలో విభేధాలు ఉండొచ్చు, అభిప్రాయలు, సిద్ధాంతాలను ఏకీభవించకపోవచ్చు. కానీ రాష్ట్ర, దేశ భవిష్యత్ కోసం ఎప్పుడూ వెనకడుగు వేసిన సందర్భాలు లేవు. మత విధ్వేషాలు లేని రాష్ట్రం ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. దేశ రక్షణలో ప్రాణాలు పొగొట్టుకున్న సైనికుల త్యాగాన్ని మనం గుర్తు చేసుకుని సంఘీభావంగా ఉండాలి. భారతదేశం చేసే పోరాటానికి సంఘీభావాన్ని తెలియ జేయాలి. సరిహద్దు రాష్ట్రాల్లోని ప్రజలు ఐదారు రోజుల బాంబుల మోతతో ఇబ్బందులు పడ్డారు. చదువుకునే విద్యార్థులు స్వరాష్ట్రాలకు తిరిగొచ్చారు.

### కాల్పుల విరమణ శుభపరిణామం






శనివారం మధ్యాహ్నం 3.30 గంటలకు భారత్-పాక్ దేశాల ఆర్మీ చీఫ్‌లు మాట్లాడుకుని కాల్పుల విరమణ చేయాలని నిర్ణయించారు. ఈ పిలుపు కూడా ముందు పాకిస్తాన్ నుంచి రావడంతోనే భారత్ అంగీకరించింది. మన దేశానికి యుద్ధం చేయాలనే ఆలోచన లేదు. కానీ ఉగ్రవాదం, తీవ్రవాదంపై రాజీలేని పోరాటం చేస్తామని కేంద్రం తెలిపింది. రెండు దేశాల ప్రతినిధులు 12న సమీక్ష చేసుకుంటామని ప్రకటించాయి. యుద్ధంలో నష్టపోయిన వారందరికీ సంతాపం తెలుపుతూ తీర్మానం చేద్దాం. దేశ సమగ్రతకు ప్రధాని, కేంద్రం ఏనిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి, ఏపీ ప్రజలు అండగా ఉంటారని సీఎం అన్నారు.











# భారత దేశ శక్తిసామర్థ్యాలను చాటిన ఆపరేషన్ సిందూర్

**విజయవాడ మేజర్ న్యూస్ :** ధర్మ యుద్ధంలో మనం గెలిచాము. ఉగ్రవాదానికి పుట్టిల్లుగా ఉన్న పాకిస్థాన్ కి బలమైన... ఎప్పటికీ మరచిపోలేని పాఠం నేర్పింది ఆపరేషన్ సిందూర్. భారత దేశ శక్తిసామర్థ్యాలను చాటి చెప్పగలిగాము. అసమాన పోరాటం చేసిన మన సైన్యానికి సెల్యూట్ చేసి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు చెప్పడం మనందరి బాధ్యత అని ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ అన్నారు. దేశానికి బలమైన నాయకత్వం ఉంటే ప్రజలకు ఎంతటి మనోధైర్యం కలుగుతుందో, అందరం ఏకతాటిపై ఎలా నిలుస్తామో గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోమారు నిరూపించారన్నారు. పహల్గాంలో పర్యటకులను ఊచకోత కోసిన ఉగ్రవాదులు పాకిస్థాన్ దేశ ప్రాయోజితమేనన్నారు. ఆ దేశ ప్రభుత్వం పెంచి పోషించి మనపైకి పంపిస్తోందని ఆపరేషన్ సిందూర్‌తో ప్రపంచానికి ఇంకోసారి బలంగా చెప్పగలిగాము. ఇకపై ఉగ్రవాద దాడిని యుద్ధంగానే పరిగణిస్తామని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాము. ఆయన తొలి నుంచి దూరదృష్టితో పరిపాలన సాగిస్తూ, దృఢమైన నిర్ణయాలు తీసుకొంటూ వచ్చారు. తన బృందాన్ని కూడా అదే పంథాలో నడిపించారు. దివంగత మనోహర్ పారికర్ రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సందర్భంలో ఎస్-



400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్, రాఫెల్ యుద్ధ విమానాలను సమకూర్చా రని, ఆ రోజు మోదీ నిర్దేశకత్వంలో.. దివంగత పారికర్ ఆధ్వర్యంలో రక్షణ శాఖ సమకూర్చుకున్న సంపత్తి ఈ రోజు ఆపరేషన్ సిందూర్ లో సుదర్శన చక్రాల్లా ఉపయోగపడ్డాయన్నారు. మన సైన్యం ఎల్లవేళలా అప్రమత్తతతో ఉంటుంది. సరిహద్దుల్లో పహరా కాస్తూ మనల్ని రక్షిస్తుంది. ప్రతి పౌరుడు ఒకటి గుర్తుంచుకోవాలి. యుద్ధం ముగిసిపోయింది అనుకోవద్దు. మనం నిత్య అప్రమత్తతతో ఉండాలి. అంతర్గత భద్రత పట్ల జాగురూకతతో వ్యవహరిస్తూ ఏ దశలోనూ అశాంతికి తావిచ్చే ఘటనలు చోటు చేసుకోకుండా చూడాలి. దేశ సమగ్రత విషయంలో ప్రతి ఒక్కరం ఏకతాటిపై నిలవాలి. జనసేన నాయకులు, శ్రేణులు ముందు అనుకున్న విధంగానే షష్ట షణ్ముఖ క్షేత్రాలు, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్‌లోని అన్ని పుణ్య క్షేత్రాల్లో జనసేన శ్రేణులు మంగళవా రం పూజాదికాలు నిర్వహిస్తాయన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో మన సైన్యం సాధించిన విజయానికిగాను భగవంతుడికి మొక్కులు చెల్లించుకుంటారన్నారు.

# భూసేకరణ ద్వారా రెహౌ విస్తరణ ప్రణాళికలు







**విజయవాడ మేజర్ న్యూస్ :** పాలిమర్ ఆధారిత సొల్యూషన్స్ లో ప్రపంచ అగ్రగామి సంస్థగా పేరు తెచ్చుకున్న రెహౌదేశంలో తన కార్యకలాపాలు మరిం తగా విస్తరించనున్నట్టు రెహౌ ఇంటీరియర్ సొల్యూషన్స్ సీఈఓ డాక్టర్ థామస్ ట్రోగర్తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీ సిటీలో 1.05 ఎకరాల పారిశ్రామిక భూమిని కొనుగోలు చేసిందన్నారు. తద్వారా భారతదేశంలో తన ఫుట్ ప్రింట్ ను మరింతగా విస్తరించే దిశగా ఒక కీలకమైన అడుగు వేసిందని, రెడ్ స్టార్ పాలిమర్స్ ప్లాంట్ సమీపంలో 99 సంవత్సరాల లీజు ఒప్పందం ద్వారా ఈ భూమిని పొందిందన్నారు. దీంతో రెడ్ స్టార్ పాలిమర్స్ తన తయారీ సామర్థ్యాన్ని పెంచుకోవడంలో మద్దతు ఇవ్వడానికి రెహౌ ఇండియా ద్వారా వ్యూహాత్మక పెట్టుబడిని సూచిస్తుందన్నారు. రెహౌ ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ తుషార్ వర్మ మాట్లాడుతూ భారతదేశంలో మరింత పెట్టుబడి పెట్టాలనే నిర్ణయం దేశ దీర్ఘకాలిక మార్కెట్ సామర్థ్యంపై తమ విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుందని చెప్పారు. ఈ విస్తరణ ద్వారాకు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి, తయారీ నైపుణ్యాన్ని బలోపేతం చేయడానికి వీలు కల్పిస్తుంది" అని అన్నారు. ఈ భూసేకరణ భారతదేశంలో తయారీని మరింతగా పెంచుకోవాలనే నిబద్ధతకు కొనసాగింపు అని, శ్రీ సిటీ యొక్క ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు కనెక్టివిటీ రెహౌయొక్క తదుపరి దశ వృద్ధికి అనువైన ప్రదేశంగా నిలుస్తుంది ఆ సంస్థ ఇండియా వైస్ ప్రెసిడెంట్ లక్ష్మీ నారాయణ పచ్చా తెలిపారు.

# మడకలో ఉపాధి హామీ శ్రామికుడు మృతి



**పెడన, మేజర్ న్యూస్:** మహాత్మగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అశ్వాస్థకు లోనై ఓ శ్రామికుడు మృతిచేందిన ఘటన మండల పరిధి మడక గ్రామంలో చోటుచేసుకుంది. రేక్కాడితే గాని డొక్కాడని తమ జీవితాలపై ఇటువంటి దురదృష్టకర సంఘటన వల్ల ఒక కుటుంబం రోడ్డు మీద పడే పరిస్థితి వచ్చిందని అక్కడ కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానికులు తెలిపిన వివరాలప్రకారం అనగాని మావుళ్ళు (45) ప్రతిరోజు మాదిరిగానే ఉదయం గ్రామం లోని పంచాయితీ చెరువులో జరుగుతున్న ఉపాధి హామీ పథకం లో పాల్గొని పని చేస్తున్న సమయంలో కళ్ళు తిరుగుతున్నాయని చెప్తూ అస్వస్థకు లోనై ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని తోటి శ్రామికులు తెలిపారు. పని ప్రాంతంలో ప్రధమచికిత్స చెయ్యటానికి ఉండవల్సిన మందులు ఫీల్డ్ అసిస్టెంట్ ఏర్పాటు చెయ్యకపోవడంతో గ్రామంలోని ఓ ప్రయివేట్ వైద్యుని వద్దకు తీసుకువెళ్లే సమయానికే మావుళ్ళు స్పృహలో లేరని స్థానికులు పేర్కొన్నారు.

ప్రభుత్వం పని కల్పించే ప్రాంతంలో ఏర్పాటు చెయ్యాల్సిన కనీస మోలిక సౌకర్యాలను ఏర్పాటు చెయ్యకపోవడంతో పని అనంతరం శ్రామికులవద్ద ఫీల్డ్ అసిస్టెంట్ తీసుకోవాల్సిన సంతకాలు, ఫోటోలు వంటివి తీసుకోవటానికి చాలా సమయం పట్టడంతో ఎండ తీవ్రతకి పలువురు వృద్ధులు అస్వస్థకు లోనవుతున్నారని వాపోయారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగే పనులలో మండల అధికారుల పర్యవేక్షణ లోపంతోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని అధికారులపై శ్రామికులు మండిపడ్డారు. ఈ ఘటనపై ఉన్నతాధికారుల జోక్యం చేసుకొని దీనికి కారకులైన అధికారులపై చర్యలు చేపట్టాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు.



## కూటమి ప్రభుత్వంలో రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని ప్రధాన రహదారుల అభివృద్ధికి కృషి చేస్తోందని ఎమ్మె ల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శనివారం సాయంత్రం మోపిదేవి మండల టీడీపీ, జనసేన పార్టీల ప్రజాప్రతిని ధులు, నాయకులు ఎమ్మెల్యేను కలిసి సత్కరించారు. మోపి దేవి మండలం వెంకటాపురం నుంచి పెద్దకళ్లేపల్లి వరకు నూతన రహదారి నిర్మాణానికి పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నాబార్డ్ – ఆర్ఐడీఎఫ్ ద్వారా రూ.రెండు కోట్ల అరవై లక్షలు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే మండలికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను, యువ నాయకులు వెంకట్రామ్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, మోపిదేవి వైస్ ఎంపీపీ కడవకొల్లు సీతా రామాంజనేయులు, మాజీ పీఏసీఎస్ మురాల సుబ్బారావు, నాయకులు అన్నపరెడ్డి వెంకట స్వామి, బాదర్ల లోలాక్షు నాయుడు, అరజా రాధిక, అరజా కిరణ్ కాంత్, వీ.హెచ్.పీ మోపిదేవి మండల అధ్యక్షులు అరజా ఏడుకొండలు, నాయకులు పాల్గొన్నారు.

# చైల్డ్ హుడ్ గ్రూప్ రూ.50వేల ఆర్థిక సాయం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** చైల్డ్ హుడ్ గ్రూపు మరోసారి తన స్నేహ నిరతిని, త్యాగనిరతిని చాటుకున్నది. చిన్ననాటి స్నేహితుడు గ్రూప్ సభ్యులు ఐన మాదివాడ రమేష్ అనారోగ్యం తో ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడని తెలుసుకొని శనివారం ఆయన నివాసానికి వెళ్లి 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. చైల్డ్ హుడ్ స్వచ్ఛంద సేవా సంస్థ స్థాపించిన ఐదు సంవత్సరాలుగా దివిసీమ లో చేస్తున్న కార్యక్రమాలలో పాల్గొంటున్న గ్రూపు సభ్యుడు రమేష్ ఇటీవల అనారోగ్యంకు గురై విజయవాడ హాస్పటల్లో చికిత్స పొంది ఇంటి వద్దే విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న గ్రూప్ సభ్యులు వెంటనే స్పందించారు. రమేష్ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని తెలుసుకొని అధ్యక్షులు మత్తి శ్రీనివాసరావు ఆదేశానుసారం గ్రూపు ఫండ్ నుండి రూ.50వేల రూపాయలు చేయూతగా అందచేసారు. రమేష్ నివాసముకు వెళ్లి పరామర్శించి ధైర్యం చెప్పి కుటుంబ సభ్యులకు మేమున్నామని భరోసా కల్పించార రమేష్ సతీమణి నాగరాజి మిత్రులను చూసిన ఆనందంలో రమేష్ కు ధైర్యం వచ్చిందని నేటి సమాజంలో కుటుంబ సభ్యుల పట్టించుకోక విషయాలను ఎన్నో చూస్తున్నామని అటువంటిది 40 సంవత్సరాల క్రితం చదువుకొని ఎవరి దారిన వారు ఉంటున్న తరుణంలో ఐదు సంవత్సరాల క్రితం గ్రూప్ ఏర్పాటు చేసి అభాగ్యులను ఆదుకునేందుకు మేమున్నాము అంటూ వారికి తోచిన విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న గ్రూప్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి దీవి లీలా కృష్ణ, కోశాధికారి కుందేటి రత్నాకర్ రావు,కమ్మిలి ప్రసాదు బండే శ్రీనివాసు, అలపర్తి గోపాలకృష్ణ, మోపిదేవి శ్రీనివాసరావు అన్నపరెడ్డి కృష్ణ, గ్రూప్ మిత్రులు పాల్గొన్నారు.



## అమరవీరుడు మురళి నాయక్ ఘన నివాళి

### ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

**నందిగామ, మే 10, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకాని నగర్‌లో శనివా రం దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుడు మురళి నాయక్ చిత్రప టానికి కూటమి నేతలతో కలిసి ఏపీ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే తంగిరాల సౌ మ్య పూల మాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



**కంచికచర్ల మే 10 మేజర్ న్యూస్ :** స్థానిక బైపాస్ జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో విజయవాడకు చెందిన రఫీ అనే యువకుడు ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. రఫీ జగ్గయ్యపేట నుంచి విజయవాడకు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఘటన జరిగినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కంచికచర్ల అరుంధతి కాలనీలో విషాదం



**కంచికచర్ల మే 10 మేజర్ న్యూస్ :** స్థానిక అరుంధతి కాలనీకి చెందిన వినయ్ అనే (7) బాలుడు శుక్రవారం నుంచి కనిపించడం లేదని తల్లిదండ్రులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేపట్టారు. అయితే బాలుడు వినయ్ తన డాబా పైన ఉన్న బియ్యం డబ్బాలో మృతి చెంది ఉండటం తీవ్ర విషాదానికి గురిచేసింది. డాబాపై ఆడుకుంటూ డబ్బాలో దాక్కొని ఉండగా మూతపడి ఊపిరాడక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడిస్తున్నారు. తల్లి దండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ముక్కుపచ్చలారని బాలుడు మృతి కి కాలనీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### ఇద్దరు ఆశా వర్కర్లు దుర్మరణం, నలుగురికి గాయాలు..

### మచిలీపట్నంలో సమావేశానికి వెళ్తుండగా ఘటన





**పమిడిముక్కల మే 10 మేజర్ న్యూస్ :** మచిలీపట్నం – విజయవాడ జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఆశ వర్కర్లు దుర్మరణం చెందగా మరో నలుగురు తీవ్రగాయాల పాలు కావడంతో మండల పరిధిలోని గోపువానిపాలెం, తాడంకి గ్రామాల్లో విషాదం నెలకొంది. మచిలీపట్నంలోని రైల్వే స్టేషన్ సమీపంలో గల కళ్యాణ మండపంలో జరిగే సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆశా వర్కర్లు ఆటోలో ప్రయాణిస్తుండగా గూడూరు మండలంలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చిన్న కారు ఆటోను ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా ఈ ప్రమాదంలో మండల పరిధిలోని గోపువానిపాలెం గ్రామానికి చెందిన తాడేపల్లి విజయలక్ష్మి (45), తాడంకి గ్రామానికి చెందిన ఊటుకూరు దుర్గ (40) సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. వీరితో పాటు ప్రయాణిస్తున్న తాడంకి గ్రామానికి చెందిన వాణి, మాగంటి సుజాత, మద్రివాడ గ్రామానికి చెందిన గుండె నాగమల్లేశ్వరి, గుండె నిర్మల జ్యోతి లకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం మచిలీపట్నం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సమావేశానికని బయలుదేరి దారిలో ఇద్దరు మృత్యువాత పడటం, మరో నలుగురు తీవ్ర గాయాలు పాలు కావడంతో ఆయా గ్రామాల్లో తీవ్ర విషాదం నెలకొంది.



## ముగిసిన శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు

**పెడన, మేజర్ న్యూస్ :** పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవములు గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగి నీటితో ముగిశాయి అని ఆ సంఘం అధ్యక్షుడు కొల్లూరి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ గత మూడు రోజులుగా శ్రీ వాసవి మాత జయంతి ఉత్సవాలు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అంగరంగ వైభవంగా నిర్వహించామని చెబుతూ, చివరి రోజు వారి అన్న సామారాధన కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మహిళలు, సంఘ సభ్యులు, పెద్దలు తదితరులు ఉన్నారు.

## శ్రీ కాకులేశ్వర స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవం

### స్వామివార్లకు పట్టు వస్త్రాలు సమర్పించిన ఆలయ ఈవో దాసరి శ్రీరామ వరప్రసాదరావు



**ఘంటసాల, మేజర్ న్యూస్ :** ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రాజ్యలక్ష్మి బోగలక్ష్మీ సమేత శ్రీకాకుళేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా అర్చకులు అగ్నిహోత్రం భాస్కరా చార్యులు ఆధ్వర్యంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని పెళ్లి కుమారుని చేయుటకు డిప్యూటీ కమిషనర్, ఎగ్జిక్యూటివ్ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు స్వామివారి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం స్వామివార్లను అమ్మవార్లను పెండ్లి వస్త్రాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా ప్రారంభమైన లక్ష్మీనారాయణుని బ్రహ్మోత్సవాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** స్థానిక గాలిగోపురం గా ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో స్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. శనివారం ఉదయం స్వామివారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించడం ద్వారా వైభవ వేతంగా ప్రారంభమయ్యాయి. పోతురాజు పవన్ కుమార్ సుమిత్ర దంపతుల ఆధ్వర్యంలో స్వామివారిని పెండ్లి కుమారుని చేయగా పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని సామూహిక విష్ణు సహస్రనామ సూత్ర పారాయణం చేశారు. అనంతరం విశ్వకేసిన ఆరాధన ఆచార్య రుత్విక్ అగ్ని ప్రతిష్టాపన వాస్తు హోమం ప్రధాన హోమం బలిహరణం కార్యక్రమాలను శ్రీమాన్ పానంగపల్లి దుర్గారామ సత్య పవన్ కుమార్ ఆచార్య దివి పార్థ వెంకట రామా శ్రీనివాసచార్యు లా పర్యవేక్షణలో వేదమంత్రాలు నిర్వహించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఆలయ ధర్మకర్త పోతురాజు భాస్కరరావులు పర్యవేక్షించారు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

# కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్‌కి విశేష స్పందన

### రెండు రోజు తలపడిన 8 జట్లు





**వీరులపాడు మేజర్ న్యూస్ :** గ్రామాల్లో క్రికెట్ ఆడగలిగే శక్తి సామర్థ్యాలు ఉండి అవకాశాలు లేక మరుగున పడిపోతున క్రికెట్ క్రీడాకారులకు వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేసినందుకు ఎంపి కేశినేని శివనాథ్ కి ఈ రోజు తలపడిన 8జట్లు క్రీడాకారులు ధన్యవాదాములు తెలిపారు. జమ్మవరం గ్రామంలో జిల్లా పరిషత్ స్కూల్ గ్రౌండ్ లో జరుగుతున్న వీరులపాడు మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ రెండు రోజు శనివారం జరిగిన మొదటి మ్యాచ్ లో జమ్మవరం నుంచి సి.బి.సి.సి అల్లూరు టీమ్, లెవన్ లైన్స్ జమ్మవరం పోటీ పడగా 54 పరుగుల తేడాతో సి.బి.సి.సి అల్లూరు టీమ్ విజయం సాధించింది. రెండో మ్యాచ్ లో ఆర్.సి.బి తాటిగుమ్మి టీమ్‌తో తలపడిన ఎమ్.బి.సి.సి యూత్ దొడ్డదేవరపాడు టీమ్ 52 పరుగుల తేడా గెలుపొందింది. మూడో మ్యాచ్‌లో ఎస్.ఆర్. యూత్ పొన్నవరం టీమ్ తలపడిన ఆర్.సి.సి యూత్ జయంతి టీమ్ ఏడు వికెట్ల తేడాతో విజేత నిలిచింది. అలాగే నాలుగో మ్యాచ్‌లో జుజ్జూరు జైభీమ్ యూత్‌తో తలపడిన జమ్మవరానికి సంబంధించి లెవన్ హిట్టర్స్ 58 పరుగుల తేడా విజయం అందుకుంది. ఈ టోర్నమెంట్ మూడు రోజు ఆదివారం కూడా లీగ్ మ్యాచులు జరుగుతాయని మ్యాచ్ నిర్వహిస్తున్న పంఛాయతీ ఛాంపియన్స్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఛాంపియన్స్ యర్రంరెడ్డి ప్రదీప్ కుమార్, కట్ట సునీల్, సింగి సురేష్, కొప్పుల రాము, ఆవుల దొడ్డి హనుమంతరావు,కారం శ్రీనివాసరావు పాల్గొనగా, జమ్మవరం,బోడవాడ గ్రామ ప్రజలు, యువకులు అధిక పాల్గొని ఈ మ్యాచులను వీక్షించారు.



# కెయూలో ప్రాంగణ ఎంపికలు

### 251 మంది ఎంపిక... 6 కంపెనీలు హాజరు



**మచిలీపట్నం రూరల్ మేజర్ న్యూస్ :** కృష్ణా విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 251 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. శనివారం కృష్ణా విశ్వవిద్యాలయం ప్లేస్మెంట్ విభాగం, నెక్స్ట్ హబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సౌజన్యం తో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో 270 మంది విద్యార్థులు హాజరయ్యారు. టాటా గ్రూప్ కి చెందిన ట్రెంట్ లిమిటెడ్,బి%ఓ% ఫిన్సర్వ్ ప్రైవేట్ లిమిటెడ్, కామెట్ స్టాఫింగ్, హెచ్ 1 హెచ్ ఆర్, మెడ్ ప్లస్, టాలెంట్ ప్రో కంపెనీ ల ప్రతినిధులు పాల్గొని ఎంపికలు నిర్వహించారు. కృష్ణా విశ్వవిద్యాలయం ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం డైరెక్టర్ ఆచార్య వై కే సుందర కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ట్రైనింగ్, ప్లేస్మెంట్ విభాగం సమన్వయకర్త డాక్టర్ కిషోర్, డా అలీ మీర్జా, నెక్స్ట్ హబ్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సిఈఓ సాయికృష్ణ, కెజివి కృష్ణా తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా కాట్రా సత్యనారాయణ





**నందిగామ, మే 10, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ న్యాయవిభాగ రాష్ట్ర కార్యదర్శి కాట్రా సత్యనారాయణ నందిగామ 16వ అదనపు జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియామకం పట్ల నందిగామ మండల ఏటిపట్టు గ్రామాల టిడిపి నాయకులు హర్షం వెళ్ళబుచ్చారు. శనివారం కాట్ర సత్యనారాయణ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నెట్టెం రఘురాం కాట్ర సత్యనారాయణ, కలిశారు, సత్యనారాయణకు వారు శాలువాతో సత్కరించి అభినందించారు, సత్యనారాయణకు జిల్లా దిశా కమిటీ సభ్యురాలు మన్నే కళావతి ఏటిపట్టు గ్రామాల నాయకులు తోట నాగమల్లేశ్వరరావు, చెరుకూరు హైమారావ్ పలువురు నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# క్వారీల వల్ల పంట పొలాలు బీడు భూములుగా మారుతున్నాయి

## రైతులకు న్యాయం చేయాలంటూ ఏపీ విప్ తంగిరాల సౌమ్యకి వేడుకోలు



**కంచికచర్ల మే 10 మేజర్ న్యూస్ :** పరిటాల గ్రామ పరిధిలో ఉన్న క్వారీలు ఎదురూరు సుమారు 1000 ఎకరాలు పైగా సాగు భూమి కలదు. ఇందులో 300 ఎకరాలు క్వారీల సమీపంలో ఉంది. క్వారీలలో పేలుడు వలన ఈ పొలాలలో రాళ్లు రప్పలు పడి పంటలకు నోచుకోని పరిస్థితి ఏర్పడింది. రైతులను బెదిరించి ఆయా క్వారీల యజమానులు తమ పనులు చేసుకుంటున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదు. కొన్ని వందలసార్లు రైతులు అధికారులకు ఫిర్యాదు చేసుకున్న క్వారీ యజమానులు ఇచ్చే నజరానాకు ఆశపడిన అధికారులు రైతుల గోడు వినలేదు. కాగా రైతులు తమ పొలాలను అమ్ముకోవడానికి కూడా క్వారీ యజమానులు అడ్డుపడుతున్నారంటే ఈ ప్రాంతంలో క్వారీ యజమానులు ఎంత నియంతృత్వ పోకడ అవలంబిస్తున్నారో అవగతం అవుతుంది. కూటమి ప్రభుత్వమైన తమ గోడు ఆలకిస్తుందేమోనని ఆ రైతులు శనివారం ఆంధ్రప్రదేశ్ విప్ నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్యకి వినతి పత్రాలు సమర్పించారు. అటవీ, గనుల శాఖ అధికారులు ఇప్పటికైనా కొండపల్లి రిజర్వ్ అడవిని రక్షిస్తారని దానితోపాటు తమ పొలాలను కూడా రక్షిస్తారని రైతులు కోరుకుంటున్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికి

# మరొక ముందడుగు

## డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం ద్వారా ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ ఆర్ గంగాధరరావు

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లా పోలీస్ కార్యాలయం లో శనివారం ఉదయం11గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించిన "డయల్ యువర్ ఎస్పీ" కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది.జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు, స్వయంగా ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి, వాటికి తక్షణ పరిష్కార చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ ఆర్ గంగాధరరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలు, ఫిర్యాదుల పరిష్కారం పోలీస్ శాఖ యొక్క ప్రథమ బాధ్యత అని, 'డయల్ యువర్ ఎస్పీ' ద్వారా ప్రజలకు నేరుగా న్యాయం కల్పించడమే మా లక్ష్యమన్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా పరిశీలించి,చట్ట పరిధిలో పూర్తి విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అనేక మంది తమ వ్యక్తిగత సమస్యలు, భూ వివాదాలు, కుటుంబ కలహాలు, సివిల్ వివాదాలు ఇతర రకాలైన అంశాలపై ఫిర్యాదులు చేశారు. వాటిపై సంబంధిత అధికారులకు ఎస్పీ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, అన్ని ఫిర్యాదులపై సమగ్ర విచారణ జరిపి, న్యాయం జరిగేలా చూడాలని తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేసే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని, సమాజపరంగా, కుటుంబ పరంగా,ఇతర రకాలుగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి ధైర్యంగా ఫిర్యాదు చేయవచ్చని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకొని పోలీసువారి సేవలను పొందవచ్చని తెలిపారు.

# పీఎం సూర్యా గర్ యోజన ఎంతో ఉపయోగకరం

## ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన, మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగము దని ప్రతి ఒక్కరు దీనిపై అవగాహన కలిగించుకుని వినియోగించుకోవాలని నియోజకవర్గం ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మండలం నందమూరు గ్రామంలో పి. ఎం సూర్యఘర్ అవగాహనా సదస్సు, సింగిల్ విండో కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ ప్రధాని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకొచ్చిన పీఎం సూర్య ఘర్ యోజనను ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. వినూత్న విధానాలతో ముందుకు సాగుతూ, పీఎం సూర్య ఘర్ పథకం కింద మీ ఇంటికి 2 కిలోవాట్ రూఫ్ టాప్ సోలార్ యూనిట్ అమర్చుకుంటే ఎస్సీలకు కేంద్రం 60 వేలు, రాష్ట్రం 55వేలు సబ్సిడీగా ఇస్తోంది అని పేర్కొన్నారు. బీసీలకు అయితే కేంద్రం 60 వేలు, రాష్ట్రం 20 వేలు ఇస్తోంది. ఇంకా మీరు వాడిన మిగిలిన కరెంటుని 2.90 /యూనిట్ ని గ్రిడ్ కి అమ్ముకోవచ్చు అని చెబుతూ, ఇలాంటివి పి4 మోడల్లో ఒక భాగం అవుతుంది అని తెలియజేశారు. అనంతరం ఈ పథకం పొందిన లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి తాసిల్దార్ కోనపు రెడ్డి అనిల్ కుమార్, జడ్పిటిసి అర్జా నగేష్, టిడిపి నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# చోరగుడిలో ఘనంగా మదర్స్ డే వేడుకలు



**పమిడిముక్కల మే 10 మేజర్ న్యూస్ :** పమిడిముక్కల మండల పరిధిలోని చోరగుడి గ్రామంలో శనివారం తల్లుల దినోత్సవం (మదర్స్ డే) వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంగన్ వాడి కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు తల్లులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అంగన వాడి కార్యకర్త రమ్య తల్లుల యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అలాగే ఈ సందర్భంగా తల్లులకు బిడ్డల ఆరోగ్యం తదితర విషయాలపై అవగాహనను కల్పించారు.

# వైభవంగా మేరుగ వారి దేవరమ్మ తల్లి సంబరం







**పమిడిముక్కల మే 10 మేజర్ న్యూస్:** పమిడిముక్కల మండలం మంటాడ గ్రామంలో మేరుగ వారి దేవరమ్మ తల్లి కొలుపు సంబరం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ సంబరం వేడుకలలో స్థానిక శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పాల్గొన్నారు. దేవరమ్మ తల్లి అమ్మవారి ఊరేగింపు మహోత్సవంలో భాగంగా కొద్దిసేపు ఈ కార్యక్ర మంలో కుమార్ రాజా కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.



## సురక్షిత సింగలూరు కొరకు సీసీ కెమెరాలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం సింగలూరు గ్రామ భద్రతకు, సురక్షిత ప్రయోజనాలకై గ్రామస్తులే స్వయంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నారు. గుడ్లవల్లేరు పోలీస్ స్టేషనులో ఎస్ఐ ఎన్ వి వి సత్య నారాయణకు ఏడు సిసి కెమెరాలను శ్రీ భాగ్య విధాత చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో ప్రముఖ సంఘ సేవకుడు డాక్టర్ బండారు శ్యామ్ కుమార్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. హైదరాబాదుకు చెందిన ఎ.పి. సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల అధినేత డాక్టర్ జి.విజయ్ శ్రీనివాస్ దాతృత్వంతో ఈ రూ.55వేల ఖరీదైన సీసీ కెమెరాలు తమ గ్రామానికి సమకూరాయని శ్యామ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ బాల వెంకటేశ్వరరావు సింగలూరు గ్రామస్తులు మాచర్ల రమణయ్య, ఉద్దంటి నాగ మల్లేశ్వరరావు, కోట పైడేశ్వరరావు, ఆకురాతి వీర రాఘవయ్య, దోనేపూడి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పివి రావు జయంతి వేడుకలు



**కంచికచర్ల మే 10 మేజర్ న్యూస్ :** మాలల అభ్యునతకే తన జీవితాన్ని ధారపోసిన త్యాగమూర్తి మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ పి.వి.రావు అని రాష్ట్ర జై భీమ్ మహిళా సంఘం అధ్యక్షురాలు డి.జోజి మేరీ కొనియాడారు. శనివారం పివి రావు 73 వ జయంతి వేడుకలు జై భీమ్ మహిళ సంఘం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ కాలనీలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జోజిమేరి, కమిటీ సభ్యులు కలిసి పి.వి.రావు చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జోజి మేరీ మాట్లాడుతూ పి.వి.రావు ను ప్రతి పల్లెలోనూ, గ్రామ గ్రామాన స్మరించుకుంటున్నారని అన్నారు. ఆయన త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ఆయనకు జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో పాసెం మెరమ్మ,బర్రె బుజ్జి, దగ్గుపాటి అక్కమ్మ,దొప్పల ప్రశాంతి, గణతోటి శాంతకుమారి, మీసాల జ్ఞానసుందరి తదితరులు పాల్గొన్నారు.

## పెంజెంద్ర అంగన్వాడీలో మదర్స్ డే సెలబ్రేషన్స్



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు మండలం, దోకిపర్రు సెక్టార్ పరిధిలోని పెంజెంద్ర అంగన్వాడీ కేంద్రంలో తల్లుల దినోత్సవం శనివారం నిర్వహించారు. గుడ్లవల్లేరు మండల సూపర్ వైజర్ ఈపూరి వాణి మదర్స్ డే సెలబ్రేషన్ సందర్భంగా తల్లులు, పిల్లలతో పౌష్టికత గురించి ముచ్చటించారు. అలాగే తల్లులకు పిల్లలు పాదాభివందనం చేయగా, పిల్లలకు తల్లులు బహుమతులు అందచేసారు. దీనిలో భాగంగా ప్రీ స్కూల్ పిల్లలు, తల్లులు అంగన్వాడీ వర్కర్స్ పాల్గొన్నారు.



# నేడు శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం






**జగ్గయ్యపేట మే 10 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట మండలం, వేదాద్రి గ్రామంలో పావన కృష్ణానది తీరమున ప్రసిద్ధ పుణ్య క్షేత్రము స్వయంభూ శ్రీ పంచనారసింహ క్షేత్రమై వేంచేసియున్న శ్రీ యోగానంద లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానములో స్వస్తిశ్రీ విశ్వావసు సంవత్సర వైశాఖ శుద్ధ దశమి బుధవారం అనగా ది.07-05-2025 నుండి వైశాఖ బహుళ విదియ అనగా ది.14-05-2025 బుధవారం వరకు వైభవంగా జరుగుచున్న శ్రీ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు వైశాఖ శుద్ధ దశమి శుక్రవారం ది.09-05-2025న రాత్రి గం. 8లకు శ్రీ స్వామి వారికి శేష వాహన సేవ జరిపించడమైనది. వైశాఖ శుద్ధ త్రయోదశి అనగా శనివారం నాల్గవ రోజు ది.10-05-2025న రాత్రి శ్రీ స్వామి వారికి హనుమంత సేవ నిర్వహించబడును. దేవస్థానమునకు విచ్చేసిన భక్తులందరికి ది. 09-05-2025, ది. 10-05-2025 న రెండు రోజులు గుంటూరు జిల్లా, ఉల్లిందన వాస్తవ్యులచే ఏర్పాటు చేయబడిన అన్నదానంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించినారు. అదేవిధముగా స్వస్తిశ్రీ విశ్వావసు సంవత్సర వైశాఖ శుద్ధ చతుర్దశి అనగా రేపు ఆదివారం ది.11-05-2025 న ఉదయం గం.7లకు దీక్షాస్వాముల యిరుముడి సమర్పణ, రాత్రి 11లకు శ్రీ స్వామి వారి అమ్మవార్ల ఎదురు కోలోత్సవము, రాత్రి గం.12లకు శ్రీ భూనీళా సమేత శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి వార్షిక తిరుక్కళ్యాణ మహోత్సవం జరుపబడును. శ్రీ స్వామి వారి కళ్యాణం రోజు మధ్యాహ్నం కె.సి.పి. లిమిటెడ్, ముక్త్యాల వారి సౌజన్యముతో మహాజన అన్నసమారాధన ఏర్పాటు చేయడమైనది కావున శ్రీ స్వామి వారి భక్తులందరూ అన్నప్రసాదము స్వీకరించవలసినదిగా, శ్రీ స్వామి వారి కళ్యాణము వీక్షించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులుకాగలరని దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్తు, కార్యనిర్వాహణాధికారి కానూరి సురేష్ బాబు తెలియజేసారు.

# వీర మరణం పొందిన జవాన్ మురళి నాయక్‌కి ఘన నివాళులు

**వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు.**

**యుద్ధంలో మురళీ నాయక్ చూపించిన తెగువ, ఆయన త్యాగం దేశంలోని ప్రతి పౌరునికీ స్ఫూర్తిదాయకం**



**జగ్గయ్యపేట మే 10 మేజర్ న్యూస్ :** పట్టణంలో వైయస్సార్ కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రవాదుల దాడికి నిరసనగా పాకిస్థాన్ పై ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా, ఆపరేషన్ సింధూర్‌లో మృతి చెందిన దేశ జవాన్ మురళి నాయక్ కి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కొవ్వొత్తి ర్యాలీ ప్రదర్శించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మానవహారం నిర్వహించిన నియోజకవర్గ వైఎస్ఆర్సిపి శ్రేణులు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ జమ్మూకాశ్మీర్‌లో ఆపరేషన్ సింధూర భాగంగా భారత్ పాకిస్తాన్ యుద్ధంలో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ త్యాగాన్ని ఎప్పటికీ దేశం స్మరిస్తూనే ఉంటుంది. మురళీ నాయక్ కుటుంబానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాము. భారత సైనికులు ఒక క్రమశిక్షణతో కలినవారు అని ఆపరేషన్ సింధూర ద్వారా ప్రపంచ దేశాలకు చాటి చెప్పారు. దేశరక్షణకి మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని వైయస్ జగన్ చెప్పిన మాటలు మాలో స్ఫూర్తిని నింపుతున్నాయి. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, పార్టీలో వివిధ అనుబంధ విభాగ సంఘాల నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అమర జవాన్లకు నివాళులు



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ఉగ్రవాదంపై పోరాడుతూ అశువులుబాసిన అమర జవాన్లకు చల్లపల్లిలో అఖిలపక్ష, ప్రజాసంఘాల నేతలు, అధికారులు నివాళులు అర్పించారు. శనివారం సాయంత్రం స్థానిక ప్రధాన సెంటర్లో కొవ్వొత్తులు చేతబూని దేశం కోసం ప్రాణాలర్పించిన వీరులకు జోహార్లర్పించారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు జరుగుతున్న సైనిక చర్యలకు, ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్న సైనికులకు సంఘీభావం ప్రకటించారు. చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, డీఆర్వో సీసీ తూము వెంకటేశ్వరరావు, డీసీ చైర్మన్ నిడమానూరి దిలీప కుమార్, ఉపసర్పంచ్ ముమ్మనేని నాని, దాసి సీతారామరాజు, సీపీఐ నేతలు అడ్డాడ ప్రసాద్బాబు, హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, సీపీఎం నేతలు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, నేతలు యార్లగడ్డ శ్రీనివాసరావు, పరుచూరి జనార్ధన్, మీర్ రిజ్వాన్, బోలెం నాగమణి, మోర్ల శివ, తాతా ప్రదీప్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఏఎల్ఆర్కె.ప్రసాద్, వరదా హరిగోపాల్, మోపిదేవి వెంకటేశ్వరరావు, ఉప్పల సాంబశివరావు, ఎంవి.కృష్ణారావు, కైతేపల్లి దాస్, బుల్లా కిషోర్, చోడాబత్తిన ఆదినారాయణ, బోలెం రామారావు, మహమ్మద్ కరీముల్లా, ఎస్ఐఐ పిఎస్వి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పోలాశమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డలో కొలువై ఉన్న శ్రీ పోలాశమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవం శనివారం ఘనంగా ప్రారంభమైంది. శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ విజయలక్ష్మి దంపతులు ఉత్సవాలు ప్రారంభించి, కుమారుడు వెంకట్రాం తో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు జరిపించుకున్నారు. తొలుత ఆలయనిర్వహాకులు, ఆలయ అర్చకులు దీవి పార్థసారధాచార్యులు వారికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఆలయ నిర్వాహకులు మండలి వెంకటేశ్వరరావు, కో-కన్వీనర్ మండలి శేషు ఘనంగా సత్కరించారు. జాతర మహోత్సవంలో భాగంగా అభిషేకాలు, కుంకుమ పూజలు, పోతురాజు సంబరం నిర్వహించారు. గ్రామ పెద్దలు, కూటమి నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారినిదర్శించుకున్నారు.

## కర్లపాటి ట్రస్ట్ ఆధ్వర్యంలో పౌష్టికాహారం పంపిణీ

**కర్లపాటి ట్రస్ట్ సేవలు అభినందనీయం : తుమ్మల ప్రభాకర్ వైస్ చైర్మన్**



**జగ్గయ్యపేట మే 10 మేజర్ న్యూస్ :** నానాటికి విస్తరిస్తున్న కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ పేర్కొన్నారు. శనివారం ట్రస్ట్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు, గత ఐదు సంవత్సరాలుగా రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించటం అభినందనీయమని పేర్కొన్నారు. ట్రస్ట్ చైర్మన్ కర్లపాటి వెంకట శ్రీనివాస రావు మాట్లాడుతూ ట్రస్ట్ ఆర్థిక వనరుల మేరకు భవిష్యత్తులో కూడా తమ కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. పౌష్టికాహారాన్ని ఐదుగురు బాలలకు, ఐదుగురు వయోవృద్ధులకు అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ చారుగుండ్ల లక్ష్మీనారాయణ, కో ఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబు,ట్రస్ట్ సిబ్బంది, శ్రేయస్సు ప్రతినిధి రాజశేఖర్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు సరఫరా





**నాగాయలంక మేజర్ న్యూస్ :** వేసవి నేపథ్యంలో తీర గ్రామాల దాహం తీర్చేందుకు ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత తాగునీరు సరఫరా చేశారు. శనివారం నాగాయలంక మండలం పాత ఉపకాలి, సంగమేశ్వరం గ్రామాలకు ఇరవై వేల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకర్ ద్వారా తాగునీరు సరఫరా చేశారు. మండలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ పర్యవేక్షించారు.

# వీర జవాన్ మురళి నాయక్‌కి జోహార్లు





కృష్ణలంక మేజర్ న్యూస్ : స్థానిక చలసాని భవన్ వద్ద వీర జవాన్ మురళి నాయక్ మరణానికి శ్రద్ధాంజలి ఘటిస్తూ సిపిఐ జోహార్ల అర్పించింది. పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, మురళి నాయక్ వీర మరణానికి జోహార్లు అర్పిస్తూ కొవ్వొత్తుల ప్రదర్శన జరిపారు. తర్వాత జరిగిన సభకు సిపిఐ నగర నాయకులు మందలపు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు ఈ సభలో ముఖ్య అతిథిగా విచ్చేసిన సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పేకలించాలని, ఆ వైపుగా భారతదేశం అడుగులు వేసిందని, మూడు రోజుల్లో పాకిస్తాన్ పాదాక్రాంతం అయిందన్నారు. ప్రపంచ దేశాల వద్ద రాజీ చేయమని అర్థిస్తూ ప్రాధేయపడే పరిస్థితికి పాకిస్తాన్ వచ్చిందని. దీనివల్ల భారత సైనికుల పోరాట పటిమ తేటతెల్లమైందని దోనేపూడి శంకర్ అన్నారు. తాను చనిపోతూ ఐదుగురు శత్రు సైనికులను చంపి అమరుడైన మురళి నాయక్ కు జోహార్లు అర్పించాలని భవిష్యత్తు తరాలు మురళి నాయక్ త్యాగాన్ని మరువలేవని అన్నారు. భవిష్యత్తులో ఉగ్రవాదాన్ని అణిచివేయటానికి భారత ప్రభుత్వం సర్వసన్నద్ధం కావాలని ఆపరేషన్ సింధూర్, విజయవంతం కావటం పట్ల హర్షం వ్యక్తం చేశారు ఇదే సందర్భంలో యుద్ధంలో అమరులైన పౌరులకు వీర జవానులకు శ్రద్ధాంజలి ఘటించారు. సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి లంక దుర్గారావు, నక్క వీరభద్రరావు ప్రసంగిస్తూ యుద్ధభూమిలో అసువులు బాసిన మురళి నాయక్ కు జోహార్లు అర్పించారు. భారతదేశాన్ని ఏ దేశం కూడా తక్కువగా చూసే పరిస్థితి ఈ రోజున లేదని మన సైనిక శక్తి ఏమిటో ప్రపంచానికి తేటతెల్లమైందని అన్నారు. యుద్ధంలో మరణించిన మురళి నాయక్ కి జోహార్లు అర్పించారు. కార్యక్రమంలో ఇస్కఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాగితాల రాజశేఖర్, ఎస్. ఆర్. ఆర్ & సి.వి. ఆర్ ప్రభుత్వ కళాశాల పూర్వపు విద్యార్థి సంఘ నాయకులు లంక జానయ్య, చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి ఈమని దాము, నగర పార్టీ కార్యదర్శవర్గ సభ్యులు బుట్టిరాయప్ప, తాడి పైడయ్య, కొట్టు రమణారావు, మూలి సాంబశివరావు, నగర పార్టీ కార్యవర్గ సభ్యులు ఎస్.పేరయ్య, దోనేపూడి సూరిబాబు, ఎఐవైఎఫ్ నగర కార్యదర్శి లంక గోవిందరాజులు, సింగంశెట్టి మోహన్రావు, మహిళా సమాఖ్య నాయకులు శేషమ్మ, స్నేహలత, స్థానిక పార్టీ నాయకులు ఇటికాల శివ లక్ష్మణ, 18 వ డివిజన్ పార్టీ కార్యదర్శి అంబటిపూడి మోహన్ సాయి, కార్యదర్శి కురాకుల స్టాలిన్, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు జర్నలిస్ట్ సంఘాల ఘన నివాళి



విజయవాడ మేజర్ న్యూస్ : దేశ రక్షణ కోసం పాకిస్తాన్ సేనలతో పోరాడుతూ అసువులు బాసిన వీర సైనికులకు జర్నలిస్టు సంఘాల నాయకులు ఘన నివాళులర్పించారు. ఆంధ్రప్రదేశ్ కు చెందిన గౌరవ మురళీ నాయక్, మహారాష్ట్రకు చెందిన గౌరవ సచిన్ యాదవ్ రావు, భారత అడిషనల్ డిప్యూటీ కమిషనర్ రాజకుమార్ లకు ఆంధ్రప్రదేశ్ పత్రిక సంపాదకుల సంఘం అధ్యక్షులు కె ప్రసాద్ బాబు అధ్యక్షతన ఘన నివాళు లర్పించారు. ఉగ్రవాదులను పెంచి పోషిస్తూ అమాయక ప్రజల ప్రాణాలను బలిగొంటున్న పాక్ దుశ్చర్యలు ప్రపంచ దేశాలు గమనించాలని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు వీర్ల శ్రీరామ యాదవ్ కోరారు. మన దేశంపై తరచుగా టెర్రరిస్టు దాడులకు కారణభూతమవుతున్న పాకిస్తాన్‌కు ఆజన్మాంతం గుర్తుండేలా ఈసారి దేశ రక్షణ దళాలతో తగు ప్రతీకార చర్యలు చేపడుతున్న ప్రధాని మోడీకి శ్రీరామ్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఉగ్రవాదంపై ఎటువంటి చర్యలు చేపట్టిన ప్రతి పౌరుడు ప్రభుత్వానికి మద్దతు తెలపాలని, ఉగ్రవాదంపై పోరాడుతూ వీరమరణం పొందిన వీర సైనికుల కుటుంబాలకు ప్రభుత్వము, దేశ ప్రజలు అండగా నిలవాలని ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ యూనియన్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కాకమాను వెంకట వేణు కోరారు.

భారత రక్షణ దళానికి దివంగత సైనికులు చేసిన త్యాగాలకు దేశం గర్వపడుతుందని,వారి త్యాగం దురహంకార పాకిస్తాన్ కు గుణపాఠం చెబుతుందని విజయవాడ జర్నలిస్టుల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఏవివి శ్రీనివాసరావు అన్నారు. వీర జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని వారు మౌనం పాటించి, జై జవాన్... జై భారతదేశం... అంటూ జర్నలిస్ట్ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ నగర అధ్యక్షులు తాళ్లూరి అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి "అంతరాత్మ" శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ నాగోతి శ్రీనివాసరావు, టి బాలాజీ, పి వెంకట్ , చారి నగర నాయకులు ఆర్ కోటేశ్వరరావు, సి వనేంద్ర, బి బంగారాజు తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే స్టేడియంలో విజయవాడ డివిజన్ 2025 సమ్మర్ క్యాంప్

విజయవాడ మేజర్ న్యూస్ : డివిజన్ సౌత్ సెంట్రల్ రైల్వే స్పోర్ట్స్ అసోసియేషన్ తన 2025 సమ్మర్ క్యాంప్‌ను శనివారం విజయవాడలోని రైల్వే స్టేడియంలో ఉత్సాహభరితమైన ప్రారంభోత్సవ వేడుకతో ప్రారంభించింది. క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తి, స్నేహాన్ని పెంపొందించడానికి రూపొందించబడిన ఈ వార్షిక క్యాంప్ యువ అథ్లెట్లకు శక్తి, శిక్షణ, వినోదంతో నిండిన వేసవిని హామీ ఇస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఆపరేషన్స్) శ్రీనివాసరావు కొండా హాజరయ్యారు. ఆయనతో పాటు సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ %d% డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ వల్లేశ్వర బి.తోకల, సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్ (జనరల్) ఎం. దినేష్ కుమార్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. మే 10 నుండి జూన్ 7, 2025 వరకు జరిగే ఈ వేసవి శిబిరంలో అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్, కబడ్డీ మరియు వాలీబాల్‌తో సహా వివిధ క్రీడలలో ప్రొఫెషనల్ కోచింగ్ మరియు ఉత్సాహభరితమైన పోటీలను అందిస్తుంది. ఈ శిబిరం 16 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తెరిచి ఉంటుంది. రిజిస్ట్రేషన్ ధర రూ. రైల్వే ఉద్యోగుల పిల్లలకు రూ. 500 మరియు ఇతరులకు రూ. 1000. రైల్వే వార్డులకు సౌత్ సెంట్రల్ రైల్వే మహిళా సంస్థ ఉదారంగా 50% సబ్సిడీని అందిస్తోంది. శ్రీనివాసరావు కొండా తన ప్రసంగంలో క్రీడల పరివర్తన శక్తిని నొక్కి చెబుతూ, "క్రీడ క్రమశిక్షణ, జట్టుకృషి, పట్టుదల యొక్క భావాన్ని పెంపొందిస్తుంది. వేసవి శిబిరంలో ఈ విలువలను స్వీకరించడానికి యువ మనస్సులు సిద్ధమవుతున్నట్లు చూడటం హృదయపూర్వకంగా ఉంది. విజయవాడ డివిజన్ ఎల్లప్పుడూ యువత అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తుంది. ఈ చొరవ ఆ నిబద్ధతకు నిదర్శనం." ఆయన, ఇతర అధికారులతో కలిసి, పాల్గొనేవారితో సంభాషించి, శిబిరాన్ని అధికారికంగా ప్రారంభించినట్లు ప్రకటించారు. ప్రారంభ రోజున దాదాపు 50 మంది పిల్లలు ఈ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్నారు. స్పోర్ట్స్ ఇన్స్పెక్టర్ శరత్ చంద్ర, రోజు కార్యకలాపాలను సజావుగా నిర్వహించేలా చూసుకున్నారు. ఈ వార్షిక చొరవ ద్వారా, విజయవాడ డివిజన్, యస్సీఆర్ ప్రతిభను పెంపొందించడం, శారీరక శ్రేయస్సును ప్రోత్సహించడం, రైల్వే కుటుంబాలు, విస్తృత సమాజంలో బలమైన క్రీడా సంస్కృతిని నిర్మించడం పట్ల తన నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

## అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో జన ఔషధి మందుల షాపులు

**నాణ్యమైన జనరిక్ మందులను అతి తక్కువ రేట్లకు అందించడం లక్ష్యం**

**లాభాపేక్ష లేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా నిర్వహణ**

**ఏరియా, జిల్లా ఆసుపత్రుల్లోనూ ప్రవేశం పెట్టాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశం**



విజయవాడ మేజర్ న్యూస్ : పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రుల కొచ్చే రోగుల ప్రయోజనార్థం నాణ్యమైన జనరిక్ మందులను అతి తక్కువ ధరలకే అందించ డానికి అన్ని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో జన ఔషధి కేంద్రా లను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విషయంపై సమీక్షానంతరం ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ నిర్ణయం తీసుకున్నారు. జిజిహెచ్ లలో ప్రస్తుతం జనరిక్ మెడికల్ షాపుల నిర్వాహకులు కొన్ని సందర్భాల్లో 50 నుండి 600 శాతం మేరకు లాభాలతో ఈ మందుల్ని విక్రయిస్తున్నారు. ప్రస్తుతం 16 జిజిహెచ్ లలో 23 ప్రైవేట్ జనరిక్ మెడిసిన్ స్టోర్లు ఉన్నాయి. నంద్యాల జిజిహెచ్ లో మాత్రం ఇలాంటి స్టోర్ లేదు. ప్రభుత్వాసుపత్రుల్లో జనరిక్ మందుల షాపుల్ని నిర్వహించడానికి లాభాపేక్షలేని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ప్రతిపాదనకు మంత్రి ఆమోదం తెలిపారు.

**ప్రస్తుత వ్యవస్థలో లోపాలు..**

జనరిక్ మందుల తయారీ, వాటి ధరలను నిర్ణయించడంలోని లోపాల్ని ఉపయోగించుకుని ప్రస్తుతం అమ్మకందారులు భారీ లాభాలతో రోగులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ప్రస్తుతం 16 జిజిహెచ్ లలో పనిచేస్తున్న జనరిక్ మెడిసిన్ రిటైలర్లు జనరిక్ ఔషధాల తయారీ, ధరల నిర్ణాయక విధానంలోని లొసుగులను ఉపయోగించుకుంటూ రోగులను దోపిడీ చేస్తున్నారు. దీనికి తోడు ఈ వ్యవస్థపై తగిన నియంత్రణ లేకపోవటం వారికి అనుకూలంగా మారింది. జనరిక్ ఔషధాల తయారీదారులు తమ ఉత్పత్తులపై అధిక ఎంఆర్ పి (గరిష్ట రిటైల్ ధర)ని ముద్రించి సరఫరా చేయడాన్ని అమ్మకందారులు స్వంత ప్రయోజనాలకు వాడుకుంటున్నారు.

దీంతో రిటైలర్లు వివిధ మందులపై వివిధ ప్రదేశాలలో తమ ఇష్టానుసారం డిస్కౌంట్లను అందిస్తున్నారు. ఈ ప్రక్రియలో వారు 50% నుండి 600% వరకు భారీ లాభాలను ఆర్జిస్తున్నారు. అంతేకాక వారు అవసరమైన జనరిక్ ఔషధాలలో కేవలం 30% నుండి 40% వరకు మాత్రమే అందుబాటులో ఉంచుతున్నారు. అధిక లాభార్జనను నిరోధించడంతో పాటు ప్రిస్క్రిప్షన్ లేకుండా మందుల అమ్మకాలను నిరోధించే తప్పనిసరి బిల్లింగ్ వ్యవస్థ అమలులో లేదు. అటువంటి జనరిక్ ఔషధాల నాణ్యత విషయంలో నియంత్రణ లేకపోవటం కూడా ఆందోళన కలిగించే మరో అంశం. ప్రస్తుతం ఉన్న 23 జనరిక్ దుకాణాలను స్వయం సహాయక బృందాలు, ఇతర సంఘాలకు కేటాయించినప్పటికీ, ప్రైవేట్ వ్యక్తులు వాటిని భారీ లాభాలతో నడుపుతున్నట్లు తెలుస్తోంది.

**జన ఔషధి ప్రయోజనాలు**

ప్రస్తుత వ్యవస్థలోని లోపాలను పరిష్కరించి, దేశవ్యాప్తంగా రోగులకు సరసమైన ధరలకు నాణ్యమైన జనరిక్ ఔషధాలను సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం లి'ప్రధాన మంత్రి- భారతీయ జన ఔషధి పరియోజన'లి (పిఎం-బిజెపి)ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద, భారత ప్రభుత్వ ఔషధాల శాఖ జన ఔషధి దుకాణాలకు సరఫరా చేయడానికి ముద్రించిన ప్రామాణిక గరిష్ట విక్రయ ధరతో జనరిక్ ఔషధాలను కొనుగోలు చేస్తుంది. వీటిని 15% లాభ మార్జిన్‌తో మాత్రమే జన ఔషధి కేంద్రాలు విక్రయిస్తాయి. ఇది రోగులకు భారీగా ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రతి అమ్మకాన్ని కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేసిన ప్రత్యేక సాఫ్ట్‌వేర్‌లో నమోదు చేయాలి. తద్వారా రిటైలర్లు జనరిక్ ఔషధాల అమ్మకపు ధరలను మార్చటానికి వీలుండదు. చాలా అరుదైన సందర్భాలలో తప్ప జన ఔషధి దుకాణదారులు ఖరీదైన బ్రాండెడ్ మందులను విక్రయించరు. సంబంధిత అధికారుల ఆమోదంతో కొన్ని వ్యాధులకు జనరిక్ మందులు అందుబాటులో లేనప్పుడు మాత్రమే బ్రాండెడ్ మందులను విక్రయిస్తారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో ప్రవేశపెట్టబోయే ఈ జన ఔషధి కేంద్రాలకు సంబంధించి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ తగు అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా స్థాయి బ్రాంచ్‌లకు కలెక్టర్లు ఛైర్మన్లుగా ఉంటారు.

సెకండరీ ఆసుపత్రుల్లో కూడా జన ఔషధి కేంద్రాల్ని ప్రవేశపెట్టాలని మంత్రి ఆదేశించారు. 17 ప్రభుత్వ జనరల్ ఆసుపత్రులలో జన ఔషధి కేంద్రాల్ని ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనను ఆమోదించిన మంత్రి సత్యకుమార్ యాదవ్, రోగులకు కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని, ఏరియా, జిల్లా ఆసుపత్రులలో కూడా వాటిని నిర్వహించే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ఎంతో ప్రజోపయోగమైన జన ఔషధి కేంద్రాల్ని దేశ వ్యాప్తంగా నెలకొల్పాలని ప్రధాని నరేంద్ర మోడీ సూచించిన నేపథ్యంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ఈ నిర్ణయం తీసుకున్నారు.

# తిరుణాల మహోత్సవానికి ముస్తాబైన శ్రీ లక్ష్మీ పేరంటాలమ్మవారి ఆలయం



**నందిగామ, మే 10, మేజర్ న్యూస్ :** మండలంలోని లింగాలపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ లక్ష్మీ పేరంటాల అమ్మవారి తిరణాల మహోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబయింది, ఆదివారం 11వ తేదీ నుండి ఐదు రోజులపాటు అమ్మవారి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఏవో నారాయణ నరసింహమూర్తి, ఆలయ వంశపార్యం పర్య ధర్మకర్త చిరుమామిళ్ల వెంకటలక్ష్మి సాయిబాబు తెలిపారు. 11వ తేదీ ఆదివారం అమ్మవారికి ప్రత్యేక అలంకరణలో మూలమంత్ర హోమాది క్రతువులు, లక్ష్మీ పేరంటాల అమ్మవారి దీక్ష దారుల ఇరుముడి సమర్పణ, మేళ తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ అమ్మవారి కి ఆలయ ధర్మకర్త చిరుమామిళ్ల కుటుంబ సభ్యులు పసుపు కుంకుమ పట్టు వస్త్రాల సమర్పణ, రాత్రి 8 గంటలకు పూలతో అలంకరించిన రధముపై అమ్మవారి రథోత్సవం, 12వ తేదీ సోమవారం ఉదయం అమ్మవారి ఊయల సేవ, 13వ తేదీ మంగళ వారం గ్రామశిల బోనాలు, 14వ తేదీ బుధవారం సాయంత్రం అమ్మవారికి గ్రామ బోనాలు, 15వ తేదీ గురువారం అమ్మవారికి దీవెన బండారు కార్యక్రమాలతో ఉత్సవాలు ముగియనున్నట్లు ఆలయ ఈవో నారాయణ నరసింహమూర్తి, వంశపారంపర ధర్మకర్త లక్ష్మీ సాయిబాబు తెలిపారు. సోమవారం నుండి మూడు రోజులపాటు ఆలయ ప్రాంగణంలోని కళావేదికపై సాంస్కృతిక కార్యక్రమాలు, జరుగుతాయని తెలిపారు. పవిత్ర అమ్మవారి తిరణాల మహోత్సవంలో పరిసర గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.



# పశు సంపద పెంచడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు




**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** పశు సంపదను పెంపొందించడమే కూటమి ప్రభుత్వ ఏకైక లక్ష్యం అని మాజీ ఎంపీ, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు అన్నారు. ప్రభుత్వం పశువులకు సబ్సిడీ ద్వారా ఇచ్చే పశువుల దాణాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. శనివారం స్థానిక 45వ డివిజన్‌లో గల పశువుల ఆసుపత్రిలో రైతులకు సబ్సిడీపై పశువుల దాణాను పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో కూటమి నాయకులతో కలిసి రైతులకు అందజేశారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ పశు సంరక్షణ కోసం ప్రభుత్వం సహకారం అందిస్తోందని, కూటమి ప్రభుత్వం అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పశువుల ఆసుపత్రుల ద్వారా రూ.555లకే పశు పోషకులకు సబ్సిడీపై దాణా అందించడం జరుగుతోందన్నారు. పశుపోషకుని ఆధార్ కార్డు,ఇత్యాదులు తీసుకుని వారి పేరు నమోదు చేయించుకుని దాణాను సబ్సిడీపై పశువుల ఆసుపత్రుల వద్ద పొందవచ్చన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వం పశువులకు రూ.32 లక్షల పైగా వ్యయం చేసి పశువులను పోషించే రైతులను ఆదుకునే విధంగా పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. పశు వైద్య శాలలలో ఉచిత వైద్యం అందించి మందులు అందజేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గొర్రెపాటి గోపీచంద్,డీసీఎంఎస్ చైర్మన్, బండి రామకృష్ణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని, కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు, గోపు సత్య నారాయణ, పీవీ.పని కుమార్, తెలుగు రైతు టౌన్ అధ్యక్షుడు ఆళ్ల మాధవ, పార్టీనాయకులు, శేషగిరి, మరకాని పరబ్రహ్మం, కోస్తా మురళీకృష్ణ, విద్యాసాగర్, దిలీప్ కుమార్, విజయ్ కుమార్, కార్పోరేటర్ మరకాని సమతా కీర్తి, లంకి శెట్టి నీరజ, జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి, నరసింహులు, పశువుల ఆసుపత్రి డిప్యూటీ డైరెక్టర్, ఎస్. నాగభూషణ బాబు, పశువుల ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్, జె.వి. రమణయ్య, రైతులు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందించిన

# కార్యదర్శికి ప్రశంసలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామంలో శుక్రవారం కురిసిన భారీ వర్షానికి రోడ్లపై నిలచిపోయిన వర్షపునీటిని శనివారం ఉదయం తొలగించడం జరిగింది. "గుడ్లవల్లేరులో భారీవర్షం జలమయమైన రోడ్లు" సూర్య దినపత్రిక కథనంపై గుడ్లవల్లేరు పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో పారిశుధ్య సిబ్బందిచేత వర్షపునీరు నిల్వ ఉన్న రోడ్లు, ఆయా ప్రాంతాల్లో డ్రైన్లు పూడిక తీయించి వర్షపు నీటిని మళ్లిం చడం, పారిశుధ్య చర్యలు చేపట్టడం జరిగింది. దీంతో సత్వరమే స్పందించి వర్షపునీటిని రోడ్లపైనుండి తొలగింపచేసి, ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టి, యిబ్బందులు తొలగించిన కార్యదర్శి ఎజెఎల్ నరసింహారావు పనితీరును ప్రజలు, ద్విచక్ర వాహన దారులు ప్రశంసించారు.

సూర్య ఎఫెక్ట్










## ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా కొనసాగాలని ప్రత్యేక పూజలు

**విజయవాడ మేజర్ న్యూస్ :** పహల్గామ్‌లో ఉగ్రవాదుల దాడికి భారత ప్రభుత్వం చేపట్టిన ప్రతిస్పందన చర్య ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా సాగాలని ఆకాంక్షిస్తూ, రాజరాజేశ్వరి పేటలోని శ్రీ సుదర్శన వెంకటేశ్వర స్వామివారి దేవస్థానంలో మండల బీజేపీ అధ్యక్షులు మాగులూరి లవిన్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. దేశ భద్రత కోసం సమర్పితమైన సైనికుల ధైర్యాన్ని స్మరించుకుంటూ, వారి క్షేమం కోసం ప్రార్థనలు నిర్వహించబడ్డాయి. ఈ పూజ కార్యక్రమంలో కేదారేశ్వరపేట మండలంలోని పలువురు బీజేపీ నాయకులు జిల్లా సెక్రెటరీ ఉన్న కృష్ణ, సీనియర్ నాయకులు హనుమంతరావు, మండల వైస్ ప్రెసిడెంట్ గాయత్రి, కనకదుర్గ, వసంత, అస్మతునిస, కార్యకర్తలు పాల్గొన్నారు. దేశభక్తిని ప్రతిబింబించే ఈ కార్యక్రమం యువతలో నూతన స్ఫూర్తిని నింపిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే దిశగా భారత సైనికులకు ధైర్యం, సంఘీభావం తెలియజేసే ఈ ప్రార్థనలు ఒక ఉద్యమంగా మారాలని ఆశిస్తున్నట్లు మండల బీజేపీ అధ్యక్షులు మాగులూరి లవిన్ బాబు తెలిపారు.

## నిరుపేద వికలాంగునికి సహాయ ఫౌండేషన్ చేయూత



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** నిరుపేద వికలాంగ యువకుడికి సహాయ ఫౌండేషన్ ఆపన హస్తం అందించింది.కోన గ్రామానికి చెందిన రామాంజనేయులు వృత్తి రీత్యా తాపీ కార్మికుడు. ఇతడు పని పనిచేసుకుంటూ ఉండంగా, గోడకూలి కాలు మీద పడడంతో కాలికి గాయం అయి కాలు కోల్పోవడం జరిగింది. ఇతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. పేద కుటుంబానికి చెందిన ఇతడు భాస్కరపురంలో అద్దె ఇంట్లో నివాసం ఉంటున్నారన్నారు. సహాయ ఫౌండేషన్ 26 బియ్యం బ్యాగ్స్, మందులు, నిత్యావసరాలతో పాటు 5000/-రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమానికి సహకరించిన సభ్యులు అంకాల రామకృష్ణ, రమాదేవి, ఉమా మిత్రబృందం సాయం అందించిన సహాయ ఫౌండేషన్ కి ధన్యవాదాలు తెలిపారు.సంస్థ అధ్యక్షులు మొహమ్మద్ ఉస్మాన్ భాషా,మహిళ విభాగం అధ్యక్షురాలు కోన వెంకటేశ్వరమ్మ,రామకృష్ణ, బడుగు ఉమా,ఖాజా, రాజు పాల్గొన్నారు.

## నేడు భారత్ గెలుపునకు శ్రీకొండలమ్మకు బీజేపీ పూజలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు భారత్ పాకిస్థాన్ యుద్ధంలో భారత్ గెలవాలని, ప్రాణాలర్పించిన మురళీనాయక్ ఆత్మశాంతి కొరకు, భారతదేశంకు విజయం కొరకు ప్రార్థిస్తూ 11.05.2025 తేదీ ఉదయం 9.30గంటలకు ముడా చైర్మన్ మట్టా ప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీకొండలమ్మ దేవస్థానం వద్ద పూజాకార్యక్రమం నిర్వహించబడునని, దేశ భక్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరు తప్పనిసరిగా హాజరుకావాలని బీజేపీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షులు శేషం నగేష్ బాబు కోరారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999